క్లుప్తంగా

మాట నిలబెట్టుకున్న కేసీఆర్

అర్వపల్లి : సీఎం కేసీఆర్ రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యారాల ఇంద్రసేనారెడ్డి, సీఈఓ మేడబోయిన రామస్వామి, డైరెక్టర్లు బాలయ్య, నసీర్‌గౌడ్, శ్రీనివాస్, సోమలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



మొక్క నాటుతున్న ఫౌండేషన్ సభ్యులు

చివ్వెంల : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ తాళ్లపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం గుంజలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

అర్వపల్లి : మండలంలో బుధవారం నుంచి చేపట్టే గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్య, ఆర్ఐ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మయ్యకు నివాళి

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు కాసాని సత్యనారాయణ తండ్రి, సీనియర్ నాయకుడు కాసాని లక్ష్మయ్య (80) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల సీతారాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జానిశెట్టి ప్రసాద్, ఇర్ల నారపరెడ్డి, గోపిరెడ్డి, బండి కోటయ్య, సత్యం, సుమన్, నాగేషుగౌడ్ ఉన్నారు.

మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ శిరీష

కోదాడ : పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష అన్నారు. పట్టణ పరిధిలోని 30వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల, నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, తిపిరిశెట్టి రాజు, రామినేని సత్యనారాయణ, నాగరాణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా వస్తువులు అందజేత

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు క్రిబ్‌కో కంపెనీ సహకారంతో రూ.25 వేల విలువైన క్రీడా వస్తువులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శోభన్ బాబు, క్రిబ్‌కో కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు అందజేస్తున్న మధు

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో గ్రామీణ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కంకణాల మధు మంగళవారం పేదలు, అనాథలు, వికలాంగులకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పదవ తరగతిలో 2023– 24 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులు మొదటి ర్యాంకు సాధిస్తే రూ.పదివేల ప్రోత్సాహక బహుమతి అందిస్తానని ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామీణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్నల్ సుంకర శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు సుంకర నర్సయ్య, వ్యవస్థాపక కమిటీ సభ్యులు గుండు నర్సయ్య, మేకల వెంకటేశ్వర్లు, దయాకర్, సుంకర సరోజ, హెచ్‌ఎం శ్రీనివాసరావు, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి సుధాకర్, విద్యా కమిటీ చైర్మన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకున్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేటలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్



భానుపురి : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..



దురాజ్‌పల్లి : జిల్లా సీపీఎం కార్యాలయంలో..



దురాజ్‌పల్లి : జిల్లా సీపీఐ కార్యాలయంలో..



సూర్యాపేటలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల కళాప్రదర్శన



భానుపురి : టీజేఎస్ కార్యాలయంలో..



తుంగతుర్తి : జూనియర్ సివిల్‌కోర్టులో..



తిరుమలగిరి : మార్కెట్ కార్యాలయంలో..



తుంగతుర్తి : ఎంపీడీఓ కార్యాలయంలో..



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



అర్వపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూర్ (ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో..



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో..



భానుపురి : కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో..



మద్దిరాల : ఎంపీడీఓ కార్యాలయంలో..



మద్దిరాల : బీఆర్ఎస్ కార్యాలయంలో..



నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో..



నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



నాగారం : పోలీస్‌స్టేషన్‌లో..



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో..



దురాజ్‌పల్లి : తిరంగ యాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు

టూవీలర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



లింగారెడ్డి

మద్దిరాల : టూవీలర్ అసోసియేషన్ మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెజ్జంకి లింగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా తాళ్లపెల్లి మహేందర్‌గౌడ్, కోశాధికారిగా దేవులపల్లి సతీష్, కార్యదర్శిగా ఎలిమినేటి ఉమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడారు. తన ఎన్నికకు సహరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టూవీలర్ మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టూవీలర్ అసోసియేషన్ జిల్లా నాయకులు భూపతి కృష్ణ, వెలుగు జనార్దన్, బోనగిరి సందీప్, అల్లి రవి, దువ్వ యాదగిరి, సాయి, హరీష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు బోధించేందుకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అవర్లీ బేసిక్ పద్ధతిన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కుంట రమేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో ఇంటర్మీడియట్ విభాగంలో వృక్షశాస్త్రం, సివిక్స్ సబ్జెక్ట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 18వ తేదీలోపు మోడల్‌స్కూల్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేశగాని సైదులు, ఆతడి మనవడు అరవింద్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మంగళవారం మృతుల కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాములు, కుందూరు వెంకట్‌రెడ్డి, స్వామి నాయుడు, యాట ఉపేందర్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, కామళ్ల లింగయ్య, కానుగ శేఖర్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

18న సర్వాయి పాపన్న జయంతి



మాట్లాడుతున్న మడ్డి అంజిబాబు

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ హాల్‌లో ఈ నెల 18న నిర్వహించే సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు బి.చందుపట్ల, గుంజలూరు గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. కార్యక్రమంలో జెర్రిపోతుల క్రిష్ణయ్య, బట్టుపల్లి నాగమల్లయ్య, జయమ్మ, అబ్బగాని కాశయ్య, కలగాని సోమయ్య పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల నిరసన

అర్వపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని రెండో ఏఎన్‌ఎంలు మంగళవా రం అర్వపల్లి పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలిపా రు. కార్యక్రమంలో విజయశాంతి, నాగరాణి, శకుంతల, ఊర్మిళ, గిరిజ, శ్వేత పాల్గొన్నారు.

నాగారం ఎంపీడీఓకు ఉత్తమ అవార్డు



సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరిస్తున్న ఎంపీడీఓ

నాగారం : విధుల పట్ల అంకిత భావంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను నాగారం ఎంపీడీఓ జి.శోభారాణికి జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, కలెక్టర్ వెంకట్రావ్‌ల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శోభారాణిని ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నాగారం : సూర్యాపేటలో ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ ప్రారంభించి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, కేశగాని అంజయ్య, దోమల బాలమల్లు, పాదిల రమేష్, చిల్లర చంద్రమౌళి, గుంటకండ్ల ముకుందారెడ్డి, కూరం వెంకన్న, కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, చిప్పలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ నుంచి ఫణిగిరి సర్పంచ్ సస్పెన్షన్



తీర్మానం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : ఫణిగిరి సర్పంచ్ గట్టు నర్సింహారావు కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండడంతో అతడిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫణిగిరి సర్పంచ్ కాంగ్రెస్‌లో గెలుపొంది బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తుండడంతో పార్టీ ఆదేశాల మేరకు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఫణిగిరి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి మండల పార్టీ అధ్యక్షుడికి అందజేసినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల నాయకుడు నాతి వీరమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, రావుల లింగయ్య, మందుల వెంకన్న, రావుల సత్తయ్య, జనార్దన్, అవిలయ్య, రమేష్, లక్ష్మీకాంత్, మంజుల, రాజేష్, భానుప్రకాష్, యాకయ్య, అనిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం రోడ్డు గుంతలమయంగా మారి మోకాళ్ల లోతు నీరు నిలిచింది. దీంతో మంగళవారం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిలిచిన బురద నీటిలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ మాట్లాడారు. మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేయగా సదరు కాంట్రాక్టర్ గణపవరం నుంచి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టకుండా నిలిపివేశాడని ఆరోపించారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, సిరికొండ నవీన్, సిరికొండ రాజేష్, బాణోతు గోపి, మహేష్, ఏ.అచ్యుత్, వినయ్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడితండాలో జెడ్పీ నిధులు రూ.4 లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భుక్య సైదా, మాజీ సర్పంచ్‌లు బాబురావు, హాజీ, గోవిందాచారి వార్డుసభ్యులు సుక్యా, లక్ష్మణ్, బాలు, కిషోర్, రామకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు మంగళవారం అనంతగిరి మండలం మొగలాయికోటకు చెందిన వాచేపల్లి ఉదయ్‌కిరణ్‌రెడ్డి మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్‌రెడ్డి మిత్రులు, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, సరస్వతి, పూలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల ప్రోత్సాహకాలు

తిరుమలగిరి : మండల పరిధిలోని మాలిపురం పాఠశాలలో విద్యార్థులకు జెడ్పీహెచ్‌ఎస్ హిందీ ఉపాధ్యాయుడు జి.ఆనందభాస్కర్ మంగళవారం గ్లాస్‌లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాక రేణుక, ఉప సర్పంచ్ జానకిరాములు, హెచ్‌ఎం ఎస్.సోమయ్య, స్వరూప, రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో గతేడాది 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో టీఎంపీఎస్ చైర్మన్ ఈదునూరి సంతోష్, హెచ్‌ఎం చాంప్లానాయక్, ఎస్‌ఎంసీ చైర్మన్ తండ లింగమూర్తి, పీఈటీ సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం పాఠశాలల్లో..

జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్‌లలో టెన్త్, 5వ తరగతిలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన రిటైర్డు పీఈటీ కొమిరెల్లి కుమారుడు, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ ఎల్లెంల మన్మోహన్‌యాదవ్ మంగళవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు తబిత, సుధాకర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని న్యూబంజారహిల్స్ తండా ఆవాసం ఎల్లప్పకుంట తండాలోని ప్రాథమిక పాఠశాలలో దాత సర్పంచ్ ధరావత్ భిక్షం మంగళవారం విద్యార్థులకు వాటర్ జగ్గులు, పరీక్ష ప్యాడ్‌లు, టై, బెల్టులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంద్యాల వినోద్, గుండు ఆంజనేయులు, ఎస్‌ఎంసీ చైర్మన్ బాదావత్ రమేష్, ఉప సర్పంచ్ గుగులోతు రవి, పావని, వాణి, హుస్సేన్, నీలమ్మ, బాబు, జానిబాయి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మాలిపురంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



అర్వపల్లి : నగదు బహుమతి అందజేస్తున్న మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు



పెన్‌పహాడ్ : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న దాత సర్పంచ్ ధరావత్ భిక్షం

17న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహాసభ

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేపూరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ పందిటి నవీన్‌కుమార్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దున్నా వంశీ, నమృత్, మధు, కిరణ్, ఈశ్వర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.